ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 02.06.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ విమానయాన రవాణా పరిశ్రమలో - భారత విమానయాన రంగం - కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. దేశంలోని రైతుల శ్రేయస్సుకు, ఆహార భద్రతకు - కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.
3. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారు.
4. ఐపీఎల్ 2025లో భాగంగా రేపు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి.

---------------------------

## REV EVE. PM-IATA

ప్రపంచ విమానయాన రవాణా పరిశ్రమలో - భారత విమానయాన రంగం - కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు జరిగిన అంతర్జాతీయ వాయు రవాణా సంఘం, IATA 81వ వార్షిక సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ మోదీ.. అంతర్జాతీయ విమానయాన రవాణా రంగంలో – భారత్ - ఒక ప్రముఖ శక్తిగా ఎదుగుతోందని అన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం - భారత పౌర విమానయానంలో ఒక స్వర్ణ అధ్యాయమని, ఇప్పుడు భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా మారిందని మోదీ అన్నారు.

**---------- బైట్ నరేంద్ర మోదీ ---------**

ఈ సందర్భంగా పౌర విమానయాన మంత్రి కె. రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశంలో రానున్న ఐదు సంవత్సరాలలో మరో 50 విమానాశ్రయాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. 2014లో దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండగా ఆ సంఖ్య ఇప్పుడు 162కి పెరిగిందని, వీటిలో 33 అంతర్జాతీయ విమానాశ్రయాలు కూడా ఉన్నాయని అన్నారు. ఏటా ఎనిమిది విమానాశ్రయాలు నిర్మించడంతో విమానయాన మౌలిక సదుపాయాలు రెట్టింపు అవుతున్నాయని అన్నారు.

**NSD**

---------------------

**BIHAR-SHIVRAJ**

రైతుల శ్రేయస్సుకు, ఆహార భద్రతకు - కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ఈరోజు బీహార్ లోని మోతీహారిలో జరుగుతున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో మాట్లాడుతూ చౌహాన్.... లబ్ధిదారులకు వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ అందించడం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణుల సహాయంతో – పథకాలను సజావుగా అమలు చేయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని మంత్రి అన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడటానికి - కొత్త చట్టం తీసుకువస్తామని చౌహాన్ పునరుద్ఘాటించారు.

**NSD**

---------------------

**GOYAL FRANCE VISIT**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ఈరోజు పారిస్‌లో ప్రపంచ అగ్రశ్రేణి CEOలతో సమావేశమై, ఎలక్ట్రిక్ వాహనం, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాలలో భారత మార్కెట్ కోసం వారి భవిష్యత్ పెట్టుబడి ప్రణాళికలను సమీక్షించారు. ఫ్రాన్స్ లో మూడు రోజుల పర్యటనలో ఉన్న మంత్రి - రేపు ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) మంత్రివర్గ సమావేశానికి కూడా హాజరవుతారు. ఈ పర్యటనలో భాగంగా గోయల్ – ఆ దేశ ఆర్థిక, పరిశ్రమల మంత్రి - ఎరిక్ లాంబార్డ్, వాణిజ్య మంత్రి - లారెంట్ సెయింట్-మార్టిన్‌లతో ద్వైపాక్షిక

సమావేశాలను నిర్వహిస్తారు. ఇండో-ఫ్రెంచ్ ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం వాణిజ్య పెట్టుబడి సహకారాన్ని పెంపొందించడానికి ఈ చర్చలు దోహదపడుతాయి.

**NSD**

---------------------

**MEA-BRIEFING**

ఐక్యరాజ్యసమితితో సహా వివిధ బహుపాక్షిక సంస్థలలో ఉమ్మడి ఆసక్తి ఉన్న విషయాలపై కలిసి పనిచేయడానికి భారత్, పరాగ్వే సుముఖత వ్యక్తం చేశాయి. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పరాగ్వే దేశ అధ్యక్షుడు - శాంటియాగో పెనా పలాసియోస్ - వాణిజ్యం, రక్షణ, ఆరోగ్యం వ్యవసాయానికి సంబంధించి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పి. కుమరన్ మాట్లాడుతూ.. డిజిటలైజేషన్, ICT ప్రజల మధ్య సంబంధాలలో సహకారాన్ని పెంపొందించడానికి రెండు దేశాలు కృషి చేస్తున్నాయని అన్నారు.

**NSD**

---------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------

**COAL-PRODUCTION**

గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఈ సంవత్సరం మే నెలలో భారత్ - బొగ్గు ఉత్పత్తి, రవాణాలో స్థిరమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ ఏడాది మే నెలలో దేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి 86.24 మెట్రిక్ టన్నులకు చేరుకుందని, బొగ్గు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది, గత ఏడాది ఇదే కాలంలోబొగ్గు ఉత్పత్తి 83.96 మెట్రిక్ టన్నులుగా ఉంది.

**NSD**

---------------------

**KUMARASWAMY-EV SCHEME**

దేశంలో ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కార్ల తయారీని ప్రోత్సహించే పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం రూపొందించిందని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామి తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రి.. అంతర్జాతీయ కార్ల కంపెనీలను ఆకర్షించడానికి - భారత్ 35 వేల డాలర్ల విలువైన ఎలక్ట్రిక్ కార్లపై - 15 శాతం తక్కువ దిగుమతి పన్నును విధిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలపై తయారీ కంపెనీలు అంగీకరిస్తేనే ఈ ప్రయోజనం లభిస్తుందని అన్నారు. ఇప్పటివరకు మెర్సిడెస్-బెంజ్, కియా, హ్యుందాయ్, స్కోడా ఈ పథకంపై ఆసక్తి చూపాయని మంత్రి అన్నారు.

**NSD**

---------------------

**FORMATION DAY**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున వేడుకలు జరిగాయి. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అన్ని రాజకీయ పార్టీల అగ్ర నాయకులు వేడుకలకు నాయకత్వం వహించారు. సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకకు జపాన్ కిటాక్యుషు నగరం మేయర్ కజుహిసా టకేయుచి నేతృత్వంలో ప్రతినిధి బృందం హాజరు కావడం ఈ సంవత్సరం ప్రత్యేకత. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా, రాబోయే పదేళ్లలో ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం ఒక దార్శనిక పత్రాన్ని సిద్ధం చేసిందని అన్నారు.

**SOUND BYTE - CM**

**MSL**

----------------------

**GOVERNOR**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో ఈ రోజు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. హైదరాబాద్ రాజ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ రంగాలలో రాష్ట్రం సాధించిన పురోగతిని ప్రశంసిస్తూ, ప్రతి ప్రాంతం ఇతరులతో సామరస్యంగా అభివృద్ధి చెందే 'ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్'ను నిర్మించడానికి సమిష్టి సంకల్పంతో ముందుకెళ్లాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

**----------- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ----------**

మెట్రో రైలు విస్తరణ, ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, ప్రాంతీయ రింగ్ రోడ్, కృత్రిమ మేధ నగరం వంటి పరివర్తనాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో తెలంగాణ ఈనాడు ఉన్నత స్థానంలో ఉందని ఆయన అన్నారు.

**DESK**

-----------------------------

**PREZ,VP, PM**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి గొప్ప, సంస్కృతిక వారసత్వం, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధి,శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థ ఉన్నాయని రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

---------------------

**IPL FINAL**

ఐపీఎల్ 2025లో భాగంగా రేపు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి. రజత్ పాటిదార్ నేతృత్వంలోని ఆర్‌సిబి జట్టు చండీగఢ్‌లో జరిగిన క్వాలిఫయర్ వన్ మ్యాచ్లో పంజాబ్

పై  8 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు నేరుగా ప్రవేశించింది. క్వాలిఫయర్ 2లో ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో పంజాబ్ విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది.

**NSD**

--------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

------------------------------

**SANJIO EP-I 02.06.2025**

**REV EVE. PM-IATA**

Prime Minister Narendra Modi has said that India's aviation sector is a key player in the global air transport industry, and today it is filled with self-confidence.  Addressing the International Air Transport Association, IATA's 81st Annual General Meeting at Bharat Mandapam in New Delhi today, the Prime Minister said that India is emerging as a leading force in the Global Space-Aviation convergence. Mr Modi said that the success of the UDAN scheme is a golden chapter in Indian civil aviation, and now India has become  the world's third-largest domestic aviation market. He added that India is not just a huge market in the global aviation ecosystem but it is also the symbol of policy leadership, innovation and inclusive development.

Speaking on the occasion, Civil Aviation Minister K Ram Mohan Naidu said that the government is committed to develop 50 more airports in the next five years in the country. He said, the number of airports, which was only 74 in the country in 2014, has  now gone up to 162, including 33 international airports. Mr Naidu said, this reflects a doubling of aviation infrastructure at an exponential pace, with the building of about eight airports annually. The Minister added that till April this year, India's domestic air traffic grew by 10 percent outpacing the global rate of 8 percent. He credited the UDAN scheme for this growth.

The International Air Transport Association event, which commenced yesterday, will culminate tomorrow. The World Air Transport Summit will focus on key issues facing the aviation industry, including the economics of the airline industry, air connectivity, energy security, sustainable aviation fuel production, financing decarbonization, and innovations, among others.

During the event, leaders from around the world will get to witness India's remarkable transformation in the aviation landscape and its contribution to the country's socio-economic development. The last annual general meeting of IATA was held 42 years ago in 1983.

**<><><><>Anand / Rahisuddien 1739**

**BIHAR-SHIVRAJ**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today said that the Centre is committed to food security of the country along with ensuring the prosperity of farmers of the country. Mr. Chouhan was addressing a function in Motihari under ongoing Viksit Krishi Sankalp Abhiyan. The nationwide Abhiyan has entered its 5th day and the Minister said the main motto of the campaign is to provide doorstep delivery of different schemes and welfare programmes to beneficiary farmers. He said a special attention was given to seamless execution of lab to land ideas during the Viksit Krishi Sankalp Abhiyan with the help of agro scientists and experts. The Minister said integrated policies are being adopted to ensure increased income of farmers like Ethanol promotion for Maize producers and providing climate resilient varieties of rice and other crops. Mr. Chouhan asserted that a new act will be brought to safeguard the interests of farmers against counterfeit pesticides and stern action will be taken against them. He lauded Bihar's farmers and encouraged them to diversify their agricultural practices, integrating cereal farming, horticulture, vegetable farming, and animal husbandry. On the occasion, Mr. Chouhan also gave assurances to litchi growers regarding orchard support to extend shelf life of litchi, with further assistance from ICAR scientists.

**GOYAL FRANCE VISIT**

Commerce and Industry Minister Piyush Goyal today met top global CEOs in Paris to explore their future investment plans for the India market in promising sectors like electric vehicle and renewable energy. The Minister who is on a three-day visit to France will also attend a ministerial meeting of the World Trade Organisation (WTO) tomorrow.

During his three-day engagements in France, Mr Goyal is scheduled to hold bilateral meetings, including with Minister of Economy, Finance and Industry Eric Lombard, and French Trade Minister Laurent Saint-Martin. The discussions will focus on strengthening the Indo-French economic partnership and exploring new avenues for enhancing trade and investment cooperation.

The visit will also feature the India-France Business Round Table and the India-France CEO Forum, fostering dialogue between leading industry stakeholders from both countries.

**IPL FINAL**

Indian Premier League (IPL) 2025 is all set to get its new winner tomorrow as Royal Challengers Bengaluru and Punjab Kings will clash for the title at Narendra Modi Stadium in Ahmedabad. In a battle of titans, the Rajat Patidar-led RCB will hold an advantage over their opponents as they thrashed them by eight wickets in Qualifier one in Chandigarh to seal the direct entry to the final. However, Punjab had their way of bouncing back from the setback against Mumbai Indians in Qualifier two, courtesy of Shreyas Iyer's blistering 87 not out to keep their dream of winning a maiden title alive. A report

**V/C**

***On paper, both teams are equally poised in batting and bowling. Punjab boasts a top-heavy batting line-up with the likes of uncapped duo Priyansh Arya and Prabhsimran Singh supported by experienced campaigners Josh Inglis, Iyer, Nehal Wadhera, Shashank Singh and Marcus Stoinis. On the other hand, RCB banked on the seasoned opening pair of Virat Kohli and Phil Salt, backed by a strong line-up of batters including captain Rajat Patidar, Liam Livingstone and Jitesh Sharma. As the tournament reaches its culmination, one can hope for a pulsating encounter between the two best sides of this season. It has been a long wait for both sides to reach the final of the cash-rich league. Swati Rakheja, from Sports Desk for Akashvani News.***

**SANJIO** **EP-I**
**02.06.2025**

**COAL-PRODUCTION**

India’s coal production and dispatch witnessed steady growth in May 2025, compared to the same period last year. In a statement, the Ministry of Coal said that the overall coal production in country during May 2025 reached 86.24 metric ton (MT) marking an increase over the 83.96 MT produced in the corresponding period of the previous year. It further stated that production from captive or commercial mines during last month stood at 16.93 MT, registering a significant rise from 13.83 MT recorded during the same period last year. This surge highlights the growing contribution of captive or commercial mining to country’s overall coal output.

Meanwhile, as on 31st of May, 2025, the coal stock held by coal companies witnessed a remarkable growth of 29.18 per cent, reaching 122.69 MT, as compared to 94.98 MT during the corresponding period of the previous year, showcasing significant rise in coal production across the country.

**<><>AYUSHI /MM/1701 HRS**

**SANJIO EP-I 02.06.2025**

**MEA-BRIEFING**

India and Paraguay have expressed willingness to continue working together on matters of common interest in various multilateral organisations, including in the United Nations. Prime Minister Narendra Modi and Paraguay President Santiago Peña Palacios today held a bilateral meeting in New Delhi and discussed issues related to trade, defence, health and agriculture. Briefing media about the meeting, Secretary East in the Ministry of External Affairs, P Kumaran said that both countries are working to enhance cooperation in digitalisation, ICT, and People-to-People contact.

**BYTE-P KUMARAN**

**https://x.com/MEAIndia/status/1929471917024534852**

**<><><><><> SAKLEN/1526**

**KAH DP-I 02-06-2025**

**KUMARASWAMY-EV SCHEME**

Government has notified the guidelines for a scheme to promote

manufacturing of electric passenger cars in the country, Heavy Industries Minister H.D Kumaraswamy today informed this while briefing the media in New Delhi. The Minister said that India is offering low import tax which is 15 percent on electric cars worth atleast 35 thousand dollars to attract big international car brands. He added that this benefit is only available if the companies agree to invest and manufacture electric vehicles in the country. Mr. Kumaraswamy said that approved applicants would be required to make a minimum investment of 4 thousand 150 crore rupees in line with the provision of the scheme. The Minister said that Until now, Mercedes-Benz, Kia, Hyundai and Skoda have shown interest in the scheme. On Tesla , the minister said that Tesla has only shown interest in opening showrooms in the country.

**AKSHIT/1337**